క్లుప్తంగా

సేవలతో జన్మకు సార్థకత



వృద్ధమాతలకు భోజనం వడ్డిస్తున్న సంకల్పం ట్రస్ట్ ప్రతినిధులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సమాజంలో సాటివారికి అవసరమైన సహకారం సేవా రూపంలో అందించడం ద్వారా మానవజన్మను సార్థకం చేసుకోవాలని అమెరికాలో స్థిరపడిన ఆలపాటి సంగ్రామ్ పిలుపునిచ్చారు. నగరానికి చెందిన తన తండ్రి ప్రసాదరావు జ్ఞాపకార్థం సంకల్పం ట్రస్ట్ ఏర్పాటు చేసి ప్రజాసేవలో భాగస్వాములమౌతున్నామని పేర్కొన్నారు. స్థానిక ప్రేమాలయం వృద్ధాశ్రమంలో వృద్ధ మహిళలకు వాటర్ హీటర్, పండ్లు, బిస్కెట్లు, నెలకి సరిపడా నిత్యావసరాలు, క్లీనింగ్ సామగ్రితోపాటు అన్నదానం చేశామన్నారు. సంగ్రామ్ సేవా కార్యక్రమాలు అభినందనీయమని సంకల్పం ట్రస్ట్ సహ వ్యవస్థాపకుడు రుద్రరాజు భాస్కర శ్రీహరి రాజు అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ ఆలపాటి జయశ్రీ పాల్గొన్నారు.

ఫ్రూట్ సెక్షన్ కార్మికుల కూలి పెంపు



నినాదాలు చేస్తున్న ఫ్రూట్ సెక్షన్ కూలీలు

ఏలూరు (టూటౌన్): మార్కెట్ యార్డు హమాలీ కార్మిక సంఘం అనుబంధ ఫ్రూట్ సెక్షన్ కూలి రేట్లు పెంచినట్టు కార్మిక సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం స్థానిక వన్‌టౌన్ పాత మార్కెట్ ఆఫీసు వద్ద సంఘ నాయకులు పల్లి గంగరాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఫ్టూ జిల్లా సహాయ కార్యదర్శి బద్దా వెంకట్రావు, నగర ప్రధాన కార్యదర్శి ఎర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ హమాలీ కార్మికుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులకు ఉపాధి భద్రతతో కూడిన చట్టాన్ని తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. మొత్తం 21 రకాల పండ్లకు దిగుమతి కూలి రేట్లపై 50 పైసల నుంచి రూపాయి వరకు పెంచారని, ఇది రెండేళ్లపాటు అమలులో ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో గుంజా వెంకటేశ్వరరావు, పాతాళం అప్పారావు, ఎస్ పద్మనాభం, గోవిందు, చల్లారావు, కరణం రాము, చిన్న నూకరాజు, కోరాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	20	అరటి కాయ (1)	05-07
వంకాయలు (గులాబీ)	12	చిక్కుడు కాయలు	48
వంకాయలు (కాంతులు)	24	చామదుంపలు	60
వంకాయలు (తెలుపు)	30	ములక్కాడలు	12-15
బెండకాయలు	54	కంద	40
పచ్చిమిర్చి	26	బీట్‌రూట్	34
కాకర కాయలు	30-36	కీరా దోస	50
బీరకాయలు	40	ఫ్రెంచ్‌బీన్స్	50
బీరకాయలు (పందిరి)	50	అల్లం	68
క్యాబేజీ	18	కొత్తిమీర (కట్ట)	15
క్యారెట్	34	పాలకూర	10
దొండకాయలు	34	చుక్కకూర	10
బంగాళదుంపలు	26	తోటకూర	10
ఉల్లిపాయలు	26	గోంగూర	08
గోరుచిక్కుడు	44	పుదీనా	05
దోసకాయలు	32	బఠాణీ	60
ఆనపకాయ (1)	20	క్యాప్సికమ్	56
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	30

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	25
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	16
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి)	22.00	28
ఏలూరు - తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	21.45	4820	09
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట	19.30	4796	16
ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	25
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4802	21
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	21
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	22.15	34820	12
ఏలూరు -బీహెచ్‌ఈఎల్	09.00	4794	20
ఏలూరు -తిరుపతి	16.00	4830	30
ఏలూరు - విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు -విశాఖపట్నం	22.00	4838	33
ఏలూరు - బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం	20.10	98513	--
ఏలూరు - బీహెచ్‌ఈఎల్	21.40	985037	--

కాలనీల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరా

- సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు నిధులు
- చురుగ్గా పనుల నిర్వహణ
- కాలనీవాసులు హర్షం

ఏలూరు రూరల్: ఏలూరు నియోజకవర్గంలో జగనన్న కాలనీల్లో నాణ్యమైన విద్యుత్ సరఫరాకు ప్రభుత్వం కృషి చేస్తోంది. లక్ష్మీపురం, పోణంగి, కొమడవోలు కాలనీల్లో మూడు సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు రూ.12 కోట్లు మంజూరు చేసింది. సుమారు 5 నుంచి 10 సెంట్ల భూమిలో సబ్‌స్టేషన్లు నిర్మించి, 80 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తారు.

నిరంతరాయంగా విద్యుత్ సరఫరా

సబ్‌స్టేషన్ ద్వారా జగనన్న కాలనీల్లో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయనున్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా విలువైన పరికరాలు పాడయ్యాయి. విద్యుత్ కోతలతో ప్రజలు అవస్థలు పడ్డారు. ఇళ్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా కాలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాలనీ ప్రజలకు భవిష్యత్‌లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందుగానే సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నారు. దీంతో కాలనీవాసులు సంతోషంగా వ్యక్తం చేస్తున్నారు.



జగనన్న కాలనీల్లో ఏర్పాటుచేసే విద్యుత్ సబ్‌స్టేషన్ (ఫైల్)

సంతోషంగా ఉంది



ప్రభుత్వం 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే చాలా బాగుంటుంది. ఇక్కడ సబ్‌స్టేషన్ ఏర్పాటుచేస్తే సమస్య ఉండదు. కాలనీల్లో వాసులంతా పేదలే. విద్యుత్ సమస్య లేకపోతే సంతోషంగా ఉండవచ్చు. నాకు చాలా సంతోషంగా ఉంది. ఇల్లు కట్టుకునేందుకు మిగిలిన వారు ముందుకొస్తారు.

– షేక్ సలీమా, లక్ష్మీపురం

అభివృద్ధిపై నమ్మకం



ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన స్థలంలో ఇల్లు కట్టుకున్నాను. ఒక్కపైసా కూడా చెల్లించకుండా అధికారులు ఉచితంగా కరెంట్ కనక్షన్ ఇచ్చారు. సంతోషంగా ఉంది. ఇప్పటికే రోడ్లు నిర్మించారు. నీటి వసతి కల్పించారు. ముందు ముందు ఇంకా అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉంది.

– దండు లక్ష్మి, లక్ష్మీపురం

పథకాలు అమలు చేయాలి



యూనియన్ సమావేశంలో మాట్లాడుతున్న అల్లం సర్వేశ్వరరావు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : భవన నిర్మాణ రంగ కార్మికులకు, అందులో భాగమైన ఎలక్ట్రీషియన్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏలూరు డివిజన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు అల్లం సర్వేశ్వరరావు కోరారు. స్థానిక అశోక్ నగర్‌లోని వీరమాచనేని కల్యాణ మండపంలో యూనియన్ సప్తమ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేశ్వరరావు మాట్లాడుతూ నిర్మాణ రంగం కార్మికులకు దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి 2009వ సంవత్సరంలో కార్మిక శాఖ ద్వారా సంక్షేమ బోర్డు ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను అమలు చేశారని గుర్తుచేశారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఈ పథకాలను పూర్తిగా నీరుగార్చాయని అన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి వైఎస్ అమలు చేసిన పథకాలను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కంఠమనేని ఆంజనేయులు, వేముల వెంకట బాలబ్రహ్మం, ఆకునూరి రమేష్, కోడి వీరవెంకట రమణారావు, ఆకునూరి రాధా రాజేష్, మేడిది రాజు, దాకవరపు రమేష్, మద్దాల నాగ రాజేష్, చేవూరి రామ్ ప్రసాద్, దాడి కృష్ణార్జున రావు, మాగాపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఓబీసీ జనగణన చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నారగోని

ఏలూరు (టూటౌన్): దేశ వ్యాప్తంగా ఓబీసీ కులగణన చేపట్టాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు నారగోని కోరారు. స్థానిక ఏటిగట్టు ప్రాంతంలోని జిల్లా యాదవ సంఘ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన బీసీ సంఘాల ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో సగానికి పైగా బీసీ కులాల జనాభా ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టకపోవడం వల్ల బీసీలు నష్టపోతున్నారని చెప్పారు. జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని, రాజకీయంగా ప్రాముఖ్యత కల్పించాలని కోరారు. బీసీ కులాలు తమ పిల్లలను మంచి విద్యావంతులను చేసినప్పుడే ఆర్థికాభివృద్ధి సాధ్యమన్నారు. సమావేశంలో బీసీ సంఘాల నాయకులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, లక్కోజు రాజగోపాలాచారి, కెల్లా కన్నబాబు, తెంటు సూర్యనారాయణ, కడిమి గోవిందరావు, కిల్లంగి రాజు, పిచ్చుక ఆదిశేషు, అలమండ రామారావు, మల్లిపూడి రాజు, మరిమళ్ల శివనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఎంపీడీఓకు సత్కారం

పెదవేగి: గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవోగా 7వసారి అవార్డు అందుకున్న పెదవేగి ఎంపీడీఓ జి. రాజ్‌మనోజ్‌ను ఘనంగా సత్కరించారు. పెదవేగి మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజ్‌మనోజ్‌ను ఎంపీపీ తాతారమ్యశ్రీ, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఘనంగా సత్కరించారు.

వైఎస్సార్ జలకళ పేద రైతులకు వరం

దెందులూరు: వైఎస్సార్ జలకళ పథకం పేద రైతులకు వరమని గాలాయగూడెం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు అన్నారు. శుక్రవారం నాగులదేవునిపాడులో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంతో మంజూరైన వైఎస్సార్ జలకళ బోరును సర్పంచ్ శంకుస్థాపన చేశారు. రైతు మొర్ల నాగేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

రూ. 12 వేలు వితరణ

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రవేశ ఆర్చికి స్టీల్ అక్షరాల ఏర్పాటుకు దాత వేమూరి బాలకృష్ణ రూ.12 వేలు అందజేశారని హెచ్‌ఎం ఝాన్సీ తెలిపారు. పాఠశాల ప్రవేశంలో ఆర్చి నిర్మిస్తున్నట్టు హెచ్‌ఎం తెలిపారు.

హెల్మెట్ ధరించండి ప్లీజ్

ఏలూరు టౌన్ : ఏలూరు నగరంలో మోటారుసైకిల్ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని తమ విలువైన ప్రాణాలను రక్షించుకోవాలని ఏలూరు ఇన్‌చార్జి డీఎస్పీ జీవీఎస్ పైడేశ్వరరావు సూచించారు. ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ ఆదేశాల మేరకు ఏలూరు ట్రాఫిక్ సీఐ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ వినియోగంపై శుక్రవారం అవగాహన కల్పించారు. వాహనచోదకులకు రోడ్డు ప్రమాదాలపై అవగహన కల్పిస్తూ హెల్మెట్ వినియోగించడంవల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. కొందరు వాహనచోదకులతో హెల్మెట్లు కొనుగోలు చేయించారు. ఈ సందర్భంగా డీఎస్పీ పైడేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అత్యధికంగా తలకు గాయం కావడం వలనే మృత్యువాతపడుతున్నారని, హెల్మెట్ వినియోగించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని వివరించారు. వాహనదారులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునేందుకు పోలీసులు చేపడుతోన్న చర్యలకు సహకరించాలని ప్రజలను కోరారు. ట్రాఫిక్ ఎస్సైలు శ్రీనివాసరావు, శ్రీధర్, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ఏలూరులో వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న పైడేశ్వరరావు

ఉత్తమ సేవకునికి సత్కారం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సాటి మనిషికి సేవ చేస్తేనే మానవజన్మకు సార్థకత ఏర్పడుతుందని యాంటీనోరీ సోషల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకుడు తోట ఎడ్వర్డ్ తెలిపారు. కలెక్టర్ ద్వారా ఉత్తమ సేవా సంస్థ నిర్వాహకునిగా అవార్డు అందుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక సెయింట్ ఆంథోనీ పాఠశాలలో ఆయనను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎడ్వర్డ్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా 23 సంవత్సరాలుగా ఏలూరు నగరంతోపాటు జిల్లాలోని అనేక ప్రాంతాల్లో పేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సేవే పరమావధిగా తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి ఇటువంటి అవార్డు ప్రదానం చేయడంతో తమ సంస్థకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో పి.రత్నమణి, ఐ.రాణి, ఎం.సురేష్, ఎల్.రమాదేవి, సీహెచ్ సుందరరావు ఎం.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఎడ్వర్డ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పురుగు మందుల అధిక వినియోగంతో హాని

దెందులూరు: రైతులు ఎరువులు, పురుగు మందులను వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు వాడాలని, వాటిని అధికంగా వినియోగం వల్ల పంటలకు, పర్యావరణానికి హాని కలుగుతుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ కే.ఫణికుమార్ అన్నారు. శనివారం వ్యవసాయ కళాశాల (రాజమండ్రి) విద్యార్థులు వ్యవసాయ అవగాహన పని అనుభవ కార్యక్రమంలో (రావేప్) భాగంగా దెందులూరు వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎరువులు, పురుగు మందుల డీలర్లు, వ్యవసాయశాఖ సిబ్బంది రావేప్ విద్యార్థులకు ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులకు వ్యవసాయం, ఎరువులు, పురుగు మందుల వాడకం, ఇతర విషయాలపై ఏఓ గద్దె రమేష్ సుదీర్ఘంగా వివరించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులు గిరిజా కుమారి, ప్రమీల, భావన, జ్యోతిక, శ్వేత, లక్ష్మిభాయి, మండల ఫెర్టిలైజర్స్, తదితరులు పాల్గొన్నారు.



దెందులూరు ఏఓ కార్యాలయంలో మాట్లాడుతున్న అధికారులు, రావేప్ విద్యార్థులు

సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య ఉత్పత్తులు

భీమడోలు: సేంద్రియ వ్యవసాయంతోనే ఆరోగ్య ఉత్పత్తుల సాగు సాధ్యమని ఏడీఏ డాక్టర్ పి.ఉషా రాజకుమారి అన్నారు. భీమడోలులో శుక్రవారం దాళ్వా వరి సాగులో భాగంగా మండలస్థాయిలో నిర్వహించిన వైఎస్సార్ పొలంబడి కార్యక్రమానికి ఏడీఏ అధ్యక్షత వహించారు. వరి చేలల్లో కాండం తొలుచు పురుగు, ఆకుముడత తెగుళ్ల ఉధృతి అధికంగా ఉన్నట్లుగా గుర్తించారు. వాటి నిర్మూలనకు రైతులకు సూచనలందించారు. పర్యావరణ పరిసరాల విశ్లేషణలో భాగంగా రైతులతో కలిసి వ్యవసాయ శాఖాధికారుల బృందం క్షేత్ర పర్యటన చేసి శత్రు, మిత్ర పురుగుల ఉధృతిని గమనించారు. సేంద్రియ వ్యవసాయానికి సంబంధించి కోడిగుడ్లు, నిమ్మరసంతో ద్రావణాన్ని తయారు చేశారు. దీని వల్ల వరిలో అధికంగా పిలకలు వస్తాయని రైతులకు తెలిపారు. ఏడీఏ ఉషారాజకుమారి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ స్థాపన సేంద్రియ వ్యవసాయంతోనే సుసాధ్యమన్నారు. వరిలో మేలైన వ్యవసాయ పద్ధతులను ఆచరించడం ద్వారా తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడులు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో ఏఓ ఎస్‌పీవీ ఉషా రాణి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.



పొలంబడిలో రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ

నాక్ గుర్తింపులో భాగస్వాములు కావాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం నాక్ గుర్తింపు సాధించడంలో భాగస్వాములు కావాలని ఆ యూనివర్శిటీ ఏలూరు అభ్యాసక కేంద్రం కోఆర్డినేటర్ వీఏఎస్ సతీష్ విద్యార్థులను ఒక ప్రకటనలో కోరారు. యూనివర్శిటీ అందించే సేవలపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు నాక్ నుంచి ఈ మెయిల్ వస్తుందని, అందులో 20 ప్రశ్నలుంటాయని తెలిపారు. ప్రశ్నల కింద ఉన్న సమాధానాల్లో ఒకదానిపై క్లిక్ చేశాక సబ్‌మిట్ చేయాలని సూచించారు. అనుమానాలుంటే అభ్యాసక సహాయ కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

నేడు సూర్య నమస్కారాలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): రథసప్తమి పర్వదినం సందర్భంగా విద్యార్థుల్లో ఆధ్యాత్మిక, భక్తి భావాలతో పాటు, యోగ, ధ్యానంపై అవగాహన కలిగించేందుకు సూర్యనమస్కారాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానాలు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బీఎస్ఆర్ సుబ్రహ్మణ్యం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక తంగెళ్లమూడి పుష్పలీలా నగర్‌లోని సరస్వతి విద్యానికేతన్‌లో ఉదయం 9 గంటలకు కార్యక్రమం ప్రారంభమౌతందన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

ఏలూరు (టూటౌన్): పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మహాజన సోషలిస్ట్ పార్టీ ఏపీ వై.కాశీ విశ్వనాథ్ కోరారు. తన పర్యటనలో భాగంగా శుక్రవారం ఏలూరు విచ్చేసిన ఆయనకు పలువురు ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నాయకులుపై బీజేపీ నాయకులు చేస్తోన్న దాడులను అరికట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ నాయకులు బయ్యారపు రాజేశ్వరరావు, కోఆర్డినేటర్ కాశీ కృష్ణ, అయినపర్తి మాధవరావు, గద్దల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహానటి జమున మృతికి సంతాపం

ఏలూరు (టూటౌన్): మహానటి జమున మృతికి సీపీఎం సంతాపం వ్యక్తం చేసింది. జమున తెలుగు సినీ రంగంలో అగ్ర కథానాయకురాలిలో ఒకరిగా వెలుగొందారని, వివిధ రూపాల్లో తెలుగు సినిమా పరిశ్రమలో సేవలందించారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి కొనియాడారు. ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు వద్ద ఆమె కళాకారిణిగా పనిచేశారని గుర్తుచేశారు. 180 చిత్రాల్లో నటించి గొప్ప నటిగా గుర్తింపు పొందారని, రాజమండ్రి పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేశారని వివరించారు. జమున మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటని రవి పేర్కొన్నారు.

వీర మహిళ జమున

ఆత్మాభిమానం, మొక్కవోని ఆత్మ విశ్వాసం సీనియర్ నటి జమున సొంతం అని కేంద్ర ప్రభుత్వ పారిశ్రామిక త్రిసభ్య కమిటీ మాజీ సభ్యులు పులి శ్రీరాములు నివాళులర్పించారు. ఆంధ్రుల అందాల నటి జమున మరణం పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తెలుగు చిత్ర పరిశ్రమలో సహజంగా ఉన్న ఆధిపత్య ధోరణిని ధీరోదాత్తంగా ఎదుర్కొన్న వీర మహిళ జమున అని కొనియాడారు.

గృహసారథులపై కీలక బాధ్యతలు

దెందులూరు: జగనన్న సచివాలయ కన్వీనర్లు, గ్రామ గృహసారథులపై కీలక బాధ్యతలు ఉన్నాయని, వారంతా పార్టీ అభివృద్ధికి పార్టీ ఆదేశాల మేరకు కృషి చేయాలని పార్టీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శుక్రవారం పెరుగ్గూడెంలో గ్రామ సచివాలయం యలమర్తి రేవతి రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు విజయానికి మూలస్తంభాలుగా కృషి చేయాలన్నారు. సీతంపేట సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి), జిల్లా కమిటీ సభ్యులు యలమర్తి సత్తిబాబు, ఎంపీటీసీ యలమర్తి బాపూజీ మాట్లాడుతూ గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు పరస్పర సహకారంతో నాయకులు, కార్యకర్తలతో కలిసి పార్టీ విజయానికి సేవలందించాలన్నారు. జగనన్న సచివాలయ మండల కన్వీనర్ కట్టా ఏసుబాబు, నాయకులు, గృహసారథులున్నారు.

అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలకు సర్వం సిద్ధం





ఆలయ ఆవరణలో ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన వేదిక, జెయింట్‌వీల్



గాలాయగూడెంలో అచ్చమ్మపేరంటాలమ్మ తల్లి

గాలాయగూడెంలోని అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఉత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. ఆలయం ఎదుట వేదిక, ఉత్సవాల్లో చిన్నారులను ఆకట్టుకునేందుకు జెయింట్‌వీల్, మ్యూజిక్ చైర్స్, విద్యుద్దీపాలంకరణలో దేవతామూర్తులను ఏర్పాటు చేశారు. రెండు రాష్ట్రాల నుంచి వేలాది సంఖ్యలో హాజరయ్యే భక్తుల కోసం విద్యుత్, తాగునీరు, పోలీస్ పికెట్, వైద్యశిబిరం తదితర సౌకర్యాలు కల్పించారు. శనివారం నుంచి ఉత్సవాలు ప్రారంభమవుతున్నాయి. ఉత్సవాల విజయవంతానికి కమిటీ పూర్తి చర్యలు చేపట్టింది.

– దెందులూరు